ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తాం

- ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ప్రజా రవాణా సదస్సు కార్యక్రమంను ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రయాణీకులతో మరింత సత్సంబంధాలు ఆర్టీసీ కొనసాగించేలా ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణంపై మక్కువ చూపేలా వారి సమస్యలు అడిగి తెలుసుకునేందుకే ప్రజా రవాణా సదస్సు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కుప్పం ఆర్టీసీ డిపోకు సిఎం ఆదేశాలతో ఇప్పటికే పలు నూతన బస్సులు వచ్చాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో కుప్పంలో ఆర్టీసీ డిపోను నిర్వీర్యం చేసి ఇక్కడి బస్సులను పుంగనూరు డిపోకు తరలించారన్నారు. ప్రస్తుతం ఇక్కడ నుంచి వెళ్లిన బస్సులతో పాటు నూతన బస్సులను డిపోకు తెప్పించి ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. కుప్పం డిపోను అత్యాధునిక మోడల్ బస్‌స్టేషన్‌గా మార్చేందుకు 60కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ ఆర్టీసీ వైస్ ఛైర్మన్‌గా చురుగ్గా పనిచేసే పిఎస్ మునిరత్నంను సిఎం చంద్రబాబునాయుడు నియమించారన్నారు. కుప్పం డిపోకు త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. వైస్ ఛైర్మన్ నేతృత్వంలో ప్రయాణీకులకు మంచి సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కుప్పం సమీపంలోని అనిమిగానిపల్లి, గరిగచీనేపల్లి మీదుగా తిరుపత్తూరుకు బస్సులు నడపాలని కోరారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల సౌకర్యార్థం టివిలు, ఆడియో సిస్టం ఏర్పాటుచేయాలని రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబుకోరారు. కుప్పంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ సర్వీసులు మరిన్ని నడపాలని విద్యార్థులు కోరారు.కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, మాజీ ఎంపిపి సాంబశివం, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, డిఎం గోపీనాథ్, నేతలు కన్నన్, ఆర్కుగం, మంజు, మణి, కనకరాజ్, సంతోష్, మహిళా నేత అనసూయ, కౌన్సిలర్ సోమశేఖర్, వాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రెవెన్యూ అర్జీలు సత్వరం పరిష్కారం కావాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



రెవెన్యూశాఖ అధికారులతో కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 15 ప్రభాతవార్త : రెవెన్యూ శాఖ డిసెంబర్ చివరి నాటికి వంద శాతం పీజీ ఆర్ఎస్ రెవెన్యూ సంబంధిత అర్జీల పరిష్కారం కావా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి రీ సర్వే, రెవెన్యూ అంశాలపై ఒక రోజు రెవెన్యూ అధికారుల సదస్సును ఉదయం, మధ్యాహ్నం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించి భూ సమస్యలు ఎక్కువగా ఉంటాయని వాటిని పారదర్శకంగా, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సకాలంలో పరిష్కరించ గలిగితే చాలా వరకు గ్రామాలలో సమస్యలు తగ్గిపోతాయని ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ మనం నిర్వహించుకుంటు న్నామని, ఇకపై రెండు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని తద్వారా పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని తెలిపారు. భూముల సర్వే సక్రమంగా చేపట్టాలని, సదరు సర్వే రిపోర్ట్ అర్జీదారునికి తప్పక ఇవ్వాలి అని తెలిపారు. 22ఎ పెండింగ్ ప్రతిపాదనలు ఉంటే వాటిని వాస్తవ విషయాలతో పంపాలని సూచించారు. జిల్లాలో పలు పరిశ్రమలు, జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులకు భూ సేకరణ అంశాలు పలు ప్రాజెక్టులకు ప్రాధాన్యతగా చేపడుతున్నామని, ఈ అంశంలో జెసి, అధికారులు బాగా పని చేస్తున్నారని, మరింత వేగవంతంగా అధికారులు చేపట్టాలని అన్నారు. రీ సర్వే సమస్యలపై వాటి పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహించి గతంలో చేపట్టిన భూముల రీసర్వే లో సమస్యల పరిష్కారానికి అందిన అర్జీలు పరిష్కారానికి త్వరిత గతిన చర్యలు తీసుకుని పూర్తి చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న తాసిల్దార్ కార్యాల యాలు అందుబాటులోని ఎంపిడిఓ తదితర భవనాలలోకి చేరాలని లేదా రికార్డులు భద్ర పరచాలని తెలిపారు. ప్లాంటేషన్ చేసిన రాళ్లపై గత ప్రభుత్వ హయాంలోని రాతలను చెరిపి వేసేందుకు డిసెంబర్ 20 నాటి వరకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశ అనంతరం పలు ఆర్డీఓ లు, తాసిల్దార్ల సమస్యలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షలో సబ్ కలెక్టర్ గూడూరు రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి నర్సింహులు, ఆర్డీవోలు శ్రీకాళహస్తి సూళ్లూరుపేట భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా సర్వేఅధికారి అరుణ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి భారతి, వివిధ సెక్షన్ సూపరింటెండెంట్లు, అన్ని మండలాల తాసిల్దారులు సంబంధిత సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు... చదువు ఒకటే మార్గం

మాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు జిల్లా కలెక్టర్

బిర్సా ముండా జయంతి కార్యాక్రమంలో కలెక్టర్

తిరుపతి విద్య, నవంబర్ 15 ప్రభాతవార్త: గిరిజన విద్యార్థులు బాగా చదువుకుంటే వారి భవిష్యత్తు బాగుంటుందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారు సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక బైరాగిపట్టేడ గిరిజన భవనం నందు బర్సా ముండా జయంతి సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గారిజన స్వాభిమాన ఉత్సవాల నిర్వహణ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు దడిత్యా శంకర్ నాయక్, గిరిజన సంఘాల నాయకులుతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్పాంజలి ఘటించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసిన మిర్సా ముండా నీ స్ఫూర్తిగా తీసుకోని గిరిజన విద్యార్థులు అభివృద్ధిలోకి రావాలని తెలిపారు. గిరిజన అమ్మాయిలు పదవ తరగతి వరకు చదివి ఆపై చదువు మానేసి పెళ్లిళ్లు చేసుకోవడం వలన వారు అనుకున్న కలలను ఎప్పటికీ నెరవేర్చుకోలేరని తెలిపారు.ఉన్నత చదువుల వైపు ఆసక్తి పెంచుకోవాలన్నారు. కావున ప్రతి గిరిజన అమ్మాయిలు పదవ తరగతి వరకే కాకుండా ఉన్నత చదువులు చదివించాల్సిన బాధ్యత వారు తల్లిదండ్రులది అని తెలిపారు. బాల్య వివాహాలను నిర్మూలన దిశగా ప్రభుత్వం ఒకటే పరిష్కారం చూపదు ముఖ్యంగా తల్లిదండ్రులకు అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.కావున ప్రతి గిరిజన విద్యార్థి విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని ఆశిస్తున్నాని తెలిపారు.ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల జీవితాన్ని వారు కష్టసుఖాలను తెలుసుకునే విధంగా జన జాతీయ దినోత్సవంగా ప్రతి సంవత్సరం నవంబర్ 15వ తేదీన జరపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థాల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ

- క్షేత్ర స్థాయిలో పక్కాగా టీచింగ్ అట్ రైట్ లెవల్ కార్యక్రమం - మండల విద్యాశాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి సమీక్ష

అట్ రైట్ లెవల్ శిక్షణా కార్యక్రమంలో ఎంఇఓలను ఉద్దేశించి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త: విద్యార్థుల్లో అభ్యసన సామర్థాల పెంపుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి అన్నారు. జడ్పీ సమావేశభవనంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్ఎంటిఎస్‌లు, ఎంఎల్ఆర్‌సిఎస్‌లతో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి టీచింగ్ అట్ రైట్ లెవల్ కార్యక్రమంపై జరిగిన శిక్షణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జెసి జి.విద్యాధరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ కీలకమైనదని, ప్రాథమిక విద్య పటిష్టంగా వున్నట్లైతే వారు పై తరగతుల్లో రాణించగలుగుతారన్నారు. ప్రతి తరగతిలో బాగా చదివే విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులు సైతం వుంటారని, ఉపాధ్యాయులు బాగా చదివే విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాల పెంపు పట్ల శ్రద్ధ వహించి వారికి ప్రాథమిక విద్యను పూర్తి స్థాయిలో అందించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో 3, 4, 5వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థాలకు అనుగుణంగా బృందాలుగా విభజించి వారికి అర్థమయ్యే విధంగా ఓపికతో విద్యను బోధించాలన్నారు. అలాగే బోధనా అభ్యసన సామాగ్రిని ఉపయోగించి ఉపాధ్యాయులు బోధన చేయాలని, తద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొందించవచ్చునని పేర్కొన్నారు. ట్రైనీ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క స్థాయిని అర్థం చేసుకుని వారి విద్యాభివృద్ధిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని బట్టి పాఠశాల ఉద్దేశంతో 6-15 సంవత్సరాలు వున్న వారికి విద్య అందించడం మన బాధ్యత అని, వారికి ఉన్నత విద్య అందించడానికి సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో టీచర్ అట్ రైట్ లెవల్ కార్యక్రమంను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి అంగన్‌వాడీ నుండి ప్రాథమిక విద్య, ఉన్నత విద్యలకు వస్తారని, వారికి ఎదోక సందర్భంలో వారి వయస్సుకు తగ్గ నైపుణ్యాల్లో బేసిక్‌లో లోపం వస్తుంటుందని, ఈ లోపాలను సరిదిద్దడానికి ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి, సమగ్ర శిక్ష అకాడెమిక్ మానిటర్ ఇంద్రాణి, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సముద్రం ముఖ ద్వారాలు... పూడిక తీతకు రు.97 కోట్లు

వాకాడు, నవంబర్ 15 ప్రభాతవార్త : వాకాడు మండలంలోని బంగాళాఖాతం సముద్ర ముఖ ద్వారాలు పూడిక తీతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 97 కోట్లు మంజూరు చేయడంతో మండల కూటమి కమిటీ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ల చిత్రపటానికి కూటమి నాయకులు, మత్స్యకారులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు మధురెడ్డి మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ చొరవతో సముద్రపు ముఖ ద్వారాల పూడిక తీతకు బడ్జెట్లో రు.97 కోట్లు మంజూరు చేయడం మత్స్య కారులు పండుగ చేసుకోవాలన్నారు, గత ప్రభుత్వంలో ఇదిగో అదిగో హడావుడి తప్ప చేసింది ఏమీ లేదని వైకాపా నాయకులను ఆయన విమర్శించారు. తీర ప్రాంతాలు అభివృద్ధి చెందిందంటే టిడిపి ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. మత్స్యకారులకు అనేక పథకాలు పెట్టింది కూడా టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణారావు, గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, వేణు నాయుడు, మోహన్ నాయుడు, గోపి నాయుడు, అరుణ్ కుమార్, వల్లి ప్రసాద్, దయాకర్, నెల్లూరు సుధాకర్ రెడ్డి, జైపాల్, మహేంద్ర, ఏంబేటి పోలయ్య, కుంభాల రమణయ్య, తీపలపూడి రమణయ్య, వెంకటేష్, కార్యకర్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

కార్తీకదీపోత్సవ వేళ... గరుడునిపై గోవిందుడు

తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: పవిత్రమైన కార్తీకమాసం పౌర్ణమిఘడియల వేళ శుక్రవారం రాత్రి పౌర్ణమి వెలుగుల్లో మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో భక్తులకు అభయమిచ్చాడు. వాహనసేవలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

యాత్రికుల్ని మోసం చేస్తే జైలు తప్పదు!

-రోడ్ల మీద దళారులు కనబడరాదు : డివైయస్‌పి

శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి భావంతో వచ్చే యాత్రికులు, భక్తులను మోసం చేస్తే సహించేది లేదని దళారులు రోడ్డు మీద కనబడితే కఠినంగా శిక్షిస్తామని శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహమూర్తి హెచ్చరించారు. నాలుగుమాడావీధుల్లోని లాడ్జిల మేనేజర్లు, రూం బాయ్‌లకు శుక్రవారం వన్‌టౌన్ పోలీసు స్టేషన్లో ప్రత్యేక చైతన్య సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సిఐ డి.గోపి పట్టణంలో జరుగుతున్న భక్తుల నిలువు దోపిడికి సంబంధించి వస్తున్న ఆరోఫణలను డివైయస్‌పికి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో నాలుగు మాడా వీధుల్లో సుమారు వందకు పైగా లాడ్జిలున్నాయి. ఇక్కడ ఓ వైపు ఆటోల డ్రైవర్లు, మరో వైపు వీధుల్లో కొందరు బాయ్‌లు రూంలు వేయటానికి దళారులుగా వ్యవహరిస్తుంటారు. రూంలో భర్తీ చేసేందుకు లాడ్జిల యజమానులు బాయ్‌లను ఏర్పాటు చేసుకుంటారు. అలాగే రైల్వేస్టేషన్ నుంచి లాడ్జిల యజమానులతో కాంటాక్టు ఉన్న వారిని కమిషన్ బేసిస్‌లో గదులకు యాత్రికులను తెస్తుంటారు. అయితే ఇటీవల ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల భక్తులకు సంబంధించి యాత్రికులను నిలువుదోపిడికి గురి చేయటం రూం బాయ్‌లు కొట్లాడుకోవటంతో ఓ లాడ్జి యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసారు. శుక్రవారం లాడ్జిల వద్ద పని చేయువారిని పిలిపించి చైతన్యం చేసారు. మేనేజర్లు లాడ్జిల రిసిప్షన్ సీట్లో ఉండాలని బాయ్‌లు లాడ్జి లోపలే ఉండాలని ఆదేశించారు.అంతేకాక ఎవరెవరు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు? ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది? అంటూ తహశీల్దార్ వద్ద బౌండోవర్ చేసి బాండును పోలీసులకు ఇవ్వాలని నిబంధనలు విధించారు. దాంతో సుమారు వందకు పైగా కుటుంబాలు వీధిన పడనున్నాయి. ప్రతి రోజూ రాత్రి వేళల్లో మేల్కోని వచ్చిన యాత్రికులకు బస సదుపాయం కల్పించి లాడ్జిల యజమానుల వద్ద కమిషన్ తీసుకుంటున్నారు.

లాడ్జిల వద్ద బాయ్స్‌కు క్లాస్ ఇస్తున్న డివైయస్‌పి

పేదలకు ఇంటి స్థలాలు అందించాలి : సిపిఐ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మురళీ

శ్రీకాళహస్తి, నవంబర్ 15 ప్రభాతవార్త : పేదలకు గ్రామాల్లో 3సెంట్లు పట్టణాల్లో 2సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు చొప్పున రుణం మంజూరు చేయాలని నవంబర్ 18న గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళీ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి సిఎం ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తా మని ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేస్తానని హామీని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళీ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తి ఏఐటియుసి సిపిఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని లేకుంటే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు.పేదల ఇంటి నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు జరపాలని అందరికీ ఇసుక అందుబాటులో ఉండే విధంగా కఠినంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి గ్రామీణ పేదలకు మూడు సెంట్లు పట్టణ పేదలకు రెండుసెంట్లు చొప్పున ఇంటి స్థలాలు కేటాయించాలని అవసరమైన రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీపారుదల వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని అందుకోసం సిపిఐ పెద్ద ఎత్తున లబ్దిదారులను గుర్తించి పోరాటానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజకీయాలు రోజురోజుకీ మార్పు చెందుతున్నాయని ఎన్నికలకు ముందు మోడీ 400సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ దేశ ప్రజలు మోడీ యొక్క నిరంకుశపాలన ఏవిధంగా ఉందో స్పష్టమైందన్నారు. ఏఅజెండా మోడీ అనుకున్నారో ఆజెండాను మాత్రమే అమలు చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాడని అందులో ప్రధానంగా మైనార్టీలపై దాడులు దళితులపై దాడులు కొనసాగిస్తూ కార్మిక హక్కులు కాలరాస్తూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు బాదుడే బాదుడు అన్న చంద్రబాబు ఇప్పుడు ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపుతున్నాడని మండిపడ్డారు. అదే విధంగా సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను డిసెంబర్ 25 నుంచి దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకోనున్నామని మన జిల్లాలో కూడా అనేక మంది ప్రజలతో ర్యాలీ, మరియు మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే రైతు ఆందోళనలో గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులను పెద్ద సంఖ్యలో కదిలించాలని అందుకు అందరు ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గురవయ్య, వైఎస్ మణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి, జనమాల గురవయ్య, శివకుమార్, లాజర్, మణి, చ ందు ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, డి.రజాక్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో రేషన్ బియ్యం అక్రమ రవాణా!

-పట్టించుకోని సివిల్ సప్లయర్స్-పోలీసులు

గతంలో రేషన్‌బియ్యం ఫైల్‌ఫోటో

నాయుడుపేట టౌన్ నవంబరు 15 ప్రభాతవార్త ; నెల్లూరు-తమిళనాడు- తిరుపతికి కేంద్రబిందువైన నాయుడుపేటలో ఏదో ఒక ప్రాంతంలో రేషన్ బియ్యం -గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నా, నియంత్రించడంలో పోలీసులు విపలమౌతున్నారన్న విమర్శలు ప్రజల నుండి వ్యక్తమౌతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజలకు కొంతైన ఊరటనివ్వాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉచితంగా రేషన్‌బియ్యం పంపిణీ చేస్తుంటే సూళ్ళూరుపేట నియోజకవర్గంలో అధికారుల పర్యవేక్షణ లోపం-నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడుతూ రేషన్‌బియ్యం పక్కదారి పడుతున్నాయి. సూళ్ళూరుపేటకు చెందిన ఓముఠా నియోజకవర్గంలో సేకరించిన రేషన్ బియ్యంను నాయుడుపేటలో నిల్వచేసి రాత్రి సమయంలో లారీల ద్వారా నెల్లూరుకు తరళిస్తూ లక్షల రూపాయలు దొచుకుంటున్నారు. అదే విధంగా కొంతమంది అక్రమార్కులు ఇతరప్రాంతాల్లో సేకరించిన గంజాయిని సూళ్ళూరుపేట నియోజకవర్గంలో ముఠాను ఏర్పాటు చేసుకొని వారి ద్వార యువతకు సర్పరా చేస్తున్నారు.ముఖ్యంగా యువతను టార్గెట్‌చేసి వారిని మత్తుకు బానిసలు చేస్తూ వారి జీవితాలను చిన్నాబిన్నం చేస్తున్నారు. నాయుడుపేటలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఇందుకు ఉదాహరణ మార్చినెలలో నాయుడుపేట బీడికాలని సమీపంలో స్వర్ణముఖి నది కరకట్టలపై యువకులు గంజాయితాగి మత్తులో ఒకరిపై మరోక్కరు దాడిచేసి బ్లేడుతో మెడపై భాగంలో తీవ్రంగా గాయపరిచిన సంఘటన తెలిసిందే.ప్రస్తుతం గంజాయి మాఫియా గ్రామాలకు పాకడంతో యువత గంజాయితాగి మత్తులో ఘర్షనలకు దిగుతున్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు అటువైపు చర్యలు తీసుకోకపోవడంతో గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్‌బియ్యం గంజాయి మాఫియాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

- 2 వేల లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

సారాను స్వాధీనం చేసుకుని వస్తున్న పోలీసులు

శ్రీరంగరాజపురం, నవంబర్ 15 ప్రభాతవార్త: శ్రీరంగరాజపురం మండలం పొదలపల్లి గ్రామ పరిసరాల్లో పోలీసులు శుక్రవారం కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించి ఒక ప్రదేశంలో 2 వేల లీటర్లు నాటు సారాను ధ్వంసం చేయగా, మరొక ప్రదేశంలో వంద లీటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. మరొక ప్రదేశంలో 30 నాటుసారా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్ఐలు, మరో 30 మంది సిబ్బంది ఏకకాలంలో పొదలపల్లి పరిసరాలపై దాడులు నిర్వహించారు. పొదల మడుగు పరిసరాల్లో భారీగా అక్రమ సారా తయారీ జరుగుతుందని పోలీసులకు గత కొంతకాలంగా సమాచారం వుండటంతో ఇక్కడ ఎలాగైనా నాటుసారా తయిరీదారులను పట్టుకోవాలని భావించి కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పక్కాగా స్కెచ్ వేశారు. ఏకకాలంలో 35 మంది పోలీసులు దాడులు నిర్వహించడంతో వరి గడ్డివాముల వద్ద కొంత నాటు సారా సేకరించి ధ్వంసం చేశారు. అక్కడే నాటు సారా ఊట భారీగా వుండటంతో పోలీసులు ఆ ఊటను సైతం ధ్వంసం చేశారు. నాటు సారా ఎవరు తయారు చేసి ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారనే విషయంపై సమగ్రంగా విచారించి నిందితులను పట్టుకుని చట్టానికి అప్పగిస్తామని కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప పేర్కొన్నారు. ఈ దాడుల్లో కార్వేటినగరం ఎస్ఐ రాజ్‌కుమార్, శ్రీరంగరాజపురం ఎస్ఐ సుమాన్, వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య, మరో 30 మంది హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

గంగా భవానీకి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 15 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహు కాల సమయంలో దంపతుల సమక్షంలో అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. అన్నదానానికి పలమనేరుకు చెందిన నవీన్ అతని మిత్రబృందం కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

ఆరనీకుమా ఈదీపం కార్తీక దీపం...!

చౌడేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త : కార్తీకమాసం నిండు పౌర్ణమిన స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన దిపోత్సవం భక్తులను అలరించింది. దిందుకుర్తి సుధాకర్‌శెట్టి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం జరిగింది. ఆలయంలోని ధ్వజస్తంభం పైభాగంలో అశేష భక్తజనం సమక్షంలో కార్తీకదీపాన్ని వెలిగించారు.

సిఎం కలసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము

కుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము మర్యాదపూర్వక ంగా కలిశారు. వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్య మంత్రి కార్యాలయంలో ఆయన సిఎంను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో వైకాపా నేతల బెదిరింపులు, ఒత్తిళ్లకు తట్టుకుని తాము ఆరుమంది కౌన్సిలర్లు గెలిచామన్నారు. ఈనేపథ్యంలో పార్టీకోసం అహర్నిశలు కష్టపడి గతంలో వార్డు మెంబరుగా, ప్రస్తుతం మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న తనకు మున్సిపల్ ఛైర్మన్ అవకాశం కల్పించాలని ఆయన సిఎం చంద్రబాబును కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, యువనేత ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపండగలా శ్రీ కనకదాసజయంతి నిర్వహణ

కుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఈనెల 18వతేది కురబ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కనకదాస 525వ జయంతిని రాష్ట్ర పండగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎపిఆర్‌టిసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 18న కుప్పంలో కనకదాస జయంతిని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పంలో అసంపూర్తిగా ఉన్న కురబ కమ్యూనిటీ భవనాన్ని ఏడాది కాలంలో పూర్తి చేసి కురబకులస్తులకు అందుబాటులో తెస్తామన్నారు. సమావేశంలో నేతలు రామచంద్ర, నాగభూషణం, లీలా వెంకటేష్, సుబ్బు, మోహన్, వసంతమ్మ, సంతోష్, నాలుగు మండలాల కురబ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

పిఇఎస్ ఆస్పత్రిలో తొలిసారిగా...

ఐవిఎఫ్ ద్వారా మొదటి శిశువు జననం – మెడికల్ సూపరింటెండెంట్ డా॥ సుబ్రమణ్య

కుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల ఆస్పత్రిలో తొలిసారిగా ప్రసూతి విభాగం అధ్వర్యంలో నిర్వహించిన ఐవిఎఫ్ విధానం ద్వారా గర్భవతి అయిన మహిళ తొలిసారి శిశువుకు జన్మనిచ్చినట్లు మెడికల్ సూపరింటిండెంట్ డా॥సుబ్రమణ్య తెలిపారు. శుక్రవారం ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఇఎస్‌లో సంతానలేమితో బాధపడేవారికి సంతానోత్పత్తి చికిత్స విధానాన్ని అందుబాటులో తెచ్చామన్నారు. ప్రసూతి విభాగాధిపతి డా॥ ప్రదీప్, డా॥ ఉష, డా॥ విశాలి బృందం నేతృత్వంలో నగరాల్లోలభించేఐవిఎఫ, ఎయుఐ చికిత్సలను పిఇఎస్‌లో అతితక్కువ ఖర్చులకే అందుబాటులో తెచ్చామన్నారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో విశేష పూజలు

రామకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో ఆలయంకు చేరుకుని దీపాలు వెలిగించారు. రాత్రి స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. భక్తులకు అన్నదానం జరిపారు.

ఎంపిడిఒచే గోకులం షెడ్ల పరిశీలన

శాంతిపురం, నవంబర్ 15 ప్రభాతవార్త : ఉపాధిహామీ పథకంలో చేడుతున్న పళ్లు, పూలతోటల పెంపకం, గోకులం షెడ్ల నిర్మాణాలను శుక్రవారం ఎంపిడిఒ ప్రేమ్‌రాజ్‌కుమార్ పరిశీ లించారు. సోగడబళ్లలో రైతు షౌకత్ అలీ, శెట్టేపల్లిలో రైతు గురవారెడ్డి పొలాల్లో నిర్మించిన గోకులం షెడ్లను ఆయన పరిశీలించారు. ఎపిఒ హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

బెండపల్లి చెరువులో జెసిబితో మట్టి తవ్వకాలు

శాంతిపురం, నవంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని రెడ్లపల్లి – కోతిగుట్లపల్లి గ్రామాల మధ్య గల బెండపల్లి చెరువులో కొంతమంది అక్రమార్కులు జెసిబిల సాయంతో చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మట్టికి డిమాండ్ అధికంగా ఉ ండడంతో మట్టిని చెరువులో నుంచి తీసి ట్రాక్టర్లలో తరలించి విక్రయిస్తున్నారన్నారు. చెరువు కట్టల పక్కనే పెద్ద పెద్ద గుంతలు తీస్తుండడంతో చెరువులో నీరు చేరితే చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కొంతమంది నేతల అండతో ఇలా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు.

నేడు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

శాంతిపురం, నవంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించి రూపొందించాల్సిన ప్రణాళికలపై శనివారం స్థానిక మండల కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పిఆర్ కుమార్ తెలిపారు. సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

పేకాట స్థావరంపై దాడి... ఆరుగురు అరెస్టు

వెదురుకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : పేకాటస్థావరం పై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసి 4700 రూపాయాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని కురివికుప్పం అటవీ ప్రాంతంలో పేకాట నిర్వహణ పై సమాచారం తెలిసి సిబ్బందితో దాడి చేసిన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఆరుగురు మధు, చిరంజీవి, యణి, రమేష్, మోహన్, మునిక్రిష్ణలను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపిన్నట్లు చెప్పారు.

నాటు సారా కేసులో ఒకరు అరెస్టు!

వెదురుకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : నాటు సారా కేసులో ఒకరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి ... మండలంలోని దేవరగుడిపల్లెకు చెందిన శంకరయ్య వద్ద నాటుసారా ఆరు లీటర్లు ఉండటంతో గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ చేయడంతో పాటు నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

గణనాధునికి ఘనంగా అన్నాభిషేకం



కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారికి అన్నాభిషేకంను అత్యంత ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కాణిపాకంకు చెందిన దివంగత సల్లా సుబ్బరాయలుశెట్టి కుమారులు సల్లా వాసు, సల్లా హరిలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం మంగళవాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకు రాగా ఆలయంలో అర్చక స్వాములు స్వామివారి మూల విరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అన్నంతో శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఉత్సవఉభయదారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

కాణిపాకంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.రాచయ్య శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఐరాల తహశీల్దార్ మహేష్‌బాబు, ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, స్థానిక ఎస్సై ధరణీధర, టెంపుల్ ఇన్స్పెక్టర్ విఘ్నేష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు నెల్లూరు జిల్లా కమ్మపాలెంకు చెందిన రజనీకాంత్ అనే భక్తుడు నిత్యాన్నదానంకు ఒక లక్ష రూపాయలను విరాళంగా టెంపుల్ ఇన్స్పెక్టర్ విఘ్నేష్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

వరసిద్ధుని దర్శించుకున్న జిల్లా నూతన ఏఎస్పీ

కాణిపాకం,నవంబర్ 15 ప్రభాతవార్త: జిల్లా నూతన ఏఎస్పీ (ఆపరేషన్స్) ఎస్ఆర్.రాజశేఖర్‌రాజు శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. అన్నమయ్య జిల్లా నుండి సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాకు అడిషనల్ ఎస్పీగా వచ్చిన ఆయన ముందుగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట స్థానిక ఎస్సై ధరణీధర పాల్గొన్నారు.

శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం

కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో శుక్రవారం సత్యనారా యణ వ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఈవ్రతాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు. ఘనంగా పున్నమి గరుడసేవ శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి పున్నమి గరుడసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



తవణంపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈమేరకు ఆలయ ఈఓ టి.హనుమంతురావు ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించడంతో పాటు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

సంవర్ధవంతంగా నీటి సంఘ ఎన్నికలు సంవర్ధవంతంగా : తహశీల్దార్

చౌడేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త : నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలను సంవర్ధవంతంగా నిర్వహించాలని తహశీల్దార్ హనుమంతు అన్నారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో పోలింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహిం చారు. మండలంలోని 9నీటి సంఘాలకు 54టీసీ స్థానాలున్నాయనీ, 2160మంది ఓటర్లు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొంటారన్నారు. ఈనెల 23న జరిగే నీటి సంఘం ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. చట్టపరంగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

పుంగనూరులో పవర్ పెంచుదాం : జనసేన

పుంగనూరు,నవంబరు 15 ప్రభాతవార్త : చారిత్రకమైన పుంగనూరు నియోజ వకర్గంలో వేణుగోపాల్‌రెడ్డి నాయకత్వంలోజనసేన పవర్‌పెంచేందుకు జిల్లా పార్టీ సిద్ధంగా ఉందని జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం తనను కలవడానికి వచ్చిన పుంగనూరు జనసేన నాయకుడు ఎన్.వేణుగోపాల్‌రెడ్డిని ఆయన సాదరంగా స్వాగతిం చారు. ఈసందర్భంగా హరిప్రసాద్‌ను వేణుగోపాల్‌రెడ్డి శాలువ కప్పి సత్కరించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ ఇక పుంగనూరులో జనసేన వేగాన్ని తట్టుకోవడం ఎవరితరమూ కాదన్నారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు పగడాలరమణ,ఎన్వీఆర్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి, జనసేన మండలాధ్యక్షుడు విరూపాక్షి,ఎన్వీఆర్ ట్రస్టు సభ్యులు నరేంద్రరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బలిజలకు బోయకొండ పదవి ఇవ్వాలి

పుంగనూరు రూరల్,నవంబరు 15 ప్రభాతవార్త : బలిజ కులస్తులకు శ్రీబోయ కొండ గంగమ్మ తల్లి దేవస్థాన కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వాలని రాయలసీమ పీపుల్ ఫ్రంట్ నాయకుడు రెడ్డిశేఖర్‌రాయల్ డిమాండ్‌చేశారు. ఈమేరకు శుక్రవారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల నియామ కాలలో బలిజలకు అన్యాయం జరిగిందన్నారు. చరిత్రలో బలిజవీరులు చేసిన త్యాగాలు ఇంకా తడి ఆరని గురుతులుగా ఉన్నాయని, దేశానికి ఊతమిచ్చిన బలిజలను విస్మరించడం భావ్యం కాదని సంఘ జిల్లా పిఆర్వో హేమంత్ కుమార్, నాయకులు నానబాల కుమార్, శ్రీకాంత్, జనార్ధనరాయల్‌లు పాల్గొన్నారు.

పుస్తకాన్ని తలదించి చదివినా,తలెత్తుకునేలా చేస్తుంది

పుంగనూరు,నవంబరు 15 ప్రభాతవార్త : పుస్తకానికి మనిషి మస్తిష్కానికి అవినాభావ సంబంధముందని,తలదించి పుస్తకాన్ని చదివితే, ఆపుస్తకం నిన్ను తలెత్తుకునేలా చేస్తుందని విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటపతి అన్నారు. శుక్రవారం స్థానిక గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మనిషి మెదడు ఎపుడు పుస్తకం చదుదామా, ఆ జ్ఞానాన్ని భద్రపరచుకుని తిరిగి ఉపయోగించి తలెత్తుకునేలా చేద్దామా అని తెగ ఆరాటపడిపోతుంటుందన్నారు. విశ్రాంత సైన్యాధికారి హరిమొదలి మాట్లాడుతూ పుస్తకాలు అంతరించిపోయే దశలో ఉన్నాయని పుస్తకాలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో బి.శ్రీనివాసులు, గ్రంధాలయాధికారి తులసీనాయక్,సిబ్బంది సలీంమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ ఉచిత మాదిరి ప్రవేశ పరీక్ష

చిత్తూరురూరల్, నవంబరు 15 ప్రభాతవార్త: రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) మాదిరి పరీక్షను డిసెంబరు 1వ తేది ఆదివారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నరోత్తమరెడ్డి, అధ్యక్షులు చింతల సుబ్బారావులు తెలిపారు. ఇతర వివరాలకు పి. నరోత్తమరెడ్డి (9440711784), సుబ్బారావు (9948437301)లను సంప్రదించాలని కోరారు.

జిల్లా ఏఐఎస్ఎఫ్ నూతన కౌన్సిల్ ఏర్పాటు

చిత్తూరురూరల్, నవంబరు 15ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ నూతన కౌన్సిల్‌ను సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండిచలపతి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన కౌన్సిల్ అధ్యక్షులుగా బాలాజీ నాయక్, ఉపాధ్యక్షులుగా సంజయ్, సోము, యామిని, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా షారుఖ్, బాలాజీ, సాయికుమార్, కిషన్, కోశాధికారిగా మన్సూర్, గౌరవ అధ్యక్షులుగా మున్నాలను 27మందితో కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు అందరూ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాల నిర్వహించి ఉద్యమాల పురిటిగడ్డగా చిత్తూరు జిల్లా ను ముందుకు నడిపించాలని కోరారునగరి, పుంగనూరు, పలమనేరు, చిత్తూరు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు పిల్లలకు జన్మనిచ్చిన మేక

వెదురుకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : ఒకే కాన్పులో ఆరు పిల్లలకు జన్మని చ్చిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ... మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయితీపరిధిలోని గుర్రంవారికండిగకు చెందిన మాజీ సర్పంచ్ గుర్రం రామకృష్ణా రెడ్డి ఇంట పెంచుకుంటున్న మేక ఆరు పిల్లలకు జన్మనిచ్చింది. అందులో మూడు కొదమ పిల్లలు, మరో మూడు పోతు పిల్లలు ఉన్నాట్లు చెప్పారు. మేక యజమాని రామకృష్ణా రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

అభివృద్ధికి పథకాలపై అవగాహన అవసరం : ఎంపిపి

వెదురుకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : పంచాయితీల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరమని ఎంపిపి బండి నాగరాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సమావేశం భవనంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు సబ్‌కీ యోజన సబ్‌కా వికాస్ పథకంలో భాగంగా అభివృద్ధి ప్రణాళిక పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతోనే పంచాయితీల సమగ్రాభివృద్ధి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమరనాథ్, ఇవోపిఆర్‌డి పురుషోత్తం, ఎపియం పరుశురామ రెడ్డి, ఎంపిటీసీలు, సర్పంచులు, డిడివోలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

వెదురుకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడివో సమావేశ భవనంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో అమరనాథ్ శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ప్రజాప్రతినిధులు. అధికారులు సమావేశంకు హాజరై విజయవంతం చేయలన్నారు.

తిరుపతి డివిజన్

రేణిగుంటలో పోక్సో కేసు

రేణిగుంట, నవంబరు 15 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డీస్పీ శ్రీనివాసరావు రేణిగుంట వేణుగోపాలపురంకు చెందిన వంశీ(24)పై పోక్సో కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ పంపారు. పోలీసుల కథనం మేరకు... గూడూరుకు చెందిన మైనర్ బాలిక కనిపించడం లేదంటూ ఆమె తల్లిదండ్రులు గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గూడూరు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అమ్మాయి రేణిగుంటలో ఉంటున్నట్లు గుర్తించారు. పోలీసులు అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఆ అమ్మాయి తల్లిదండ్రులకు చెప్పిన వివరాలతో వాళ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గూడూరు పోలీసులు ఆ అమ్మాయిని తీసుకెళ్లిన యువకునిపై పోక్సో కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలం రేణిగుంట కావడంతో కేసును రేణిగుంట ట్రాన్స్‌ఫర్ చేశారు. రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అర్బన్ సీఐ శరత్‌చంద్ర, అర్బన్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి సిబ్బందితో దర్యాప్తు వేగవంతం చేయించి ముద్దాయిని అదుపులోకి తీసుకుని గురువారం రిమాండ్‌కు పంపారు.

గిరిజన బాలకల వసతిగృహానికి లైట్లు వితరణ

శ్రీకాళహస్తి, నవంబర్ 15 ప్రభాతవార్త : జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత వీధిలైట్లును తన సొంత ఖర్చుతో వసతిగృహానికి 6 వీధిలైట్లును అందించారు. బాలికలు సమస్యలు చెప్పుకోవడానికి వీలుగా ఓ కంప్లైట్ బాక్సును ప్రిన్సిపల్‌కు అందించారు. కార్యక్ర మంలో కావలిశివకుమార్, తోటగణేష్, జ్యోతిరాం, రాజ్యలక్ష్మి, కవిత, రవి కుమార్‌రెడ్డి, వెంకటరమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తంగెళ్ళపాళెం పిఎసిఎస్‌లో సహకార వారోత్సవాలు

తొట్టంబేడు, నవంబర్ 15 ప్రభాతవార్త : రైతులందరికీ చేయూతనందిస్తామని తంగేళ్ళపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి పి.రవిబాబు, సిఈఓ పి.చిరంజీవిరెడ్డి తెలిపారు. సహకార సంఘ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పిఎసిఎస్ నందు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి పి.రవిబాబు, సిఈవో చిరంజీవిరెడ్డిలు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌బ్యాంకులో జెండా ఆవిష్కరణ

శ్రీకాళహస్తి, నవంబర్ 15 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'వికసిత్ భారత్' నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అనే ముఖ్యనినాదంతో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా తొలిరోజు బ్యాంకు ముందు తిరుపతి జిల్లా సహకార శాఖాధికారి డివిజనల్ కోఆపరేటర్ అధికారి ఆదేశాలతో శ్రీకాళహస్తి పర్సన్ ఇన్‌ఛార్జి/అసిస్టెంట్ రిజిస్ట్రార్/సబ్ డివిజనల్ కోఆపరేటివ్ పుత్తూరుకు చెందిన ఝాన్సీ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్/సిఈఓ మండల ధనంజయులు ఆధ్వర్యంలో ప్రధాన ద్వారం వద్ద సహకార జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బ్యాంకు అకౌంటెంట్ రవి మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలా టిడిపి సభ్యత్వనమోదు కార్యక్రమం

**శ

తిరుపతి డివిజన్

జ్యోతిర్లింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకదీపోత్సవం

తిరుపతి(రవాణా), నవంబర్ 15ప్రభాతవార్త: కార్తీకపౌర్ణమి సందర్భంగా వెదళ్ళ చెరువు గ్రామంలో వెలసిన ఓంకార జ్యోతిర్లింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం దేదీప్యమానంగా కార్తీకదీపోత్సవం వెలిగించారు. ఆలయం ఆవరణ శివనామస్మరణతో మారుమోగింది. ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు ,ఆకాశదీపం వెలిగించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్యస్వామి, గుండాల గోపీనాధరెడ్డి, సూరారఘురామిరెడ్డి, విక్రమ్‌స్వామి, రాజశేఖరరెడ్డి, మల్లారపు రవిప్రసాద్, నాగేశ్వరరావు, చంగారెడ్డి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

విదుశేఖరభారతి స్వామి సేవలో టిటిడి ఈఓ

తిరుపతి(రవాణా), నవంబర్ 15ప్రభాతవార్త: తిరుపతిలోని శృంగేరి శారద మఠంలో వేంచేసిన ఉత్తరపీఠాధికారి విదుశేఖరభారతి తీర్థస్వామిని శుక్రవారం రాత్రి టిటిడి ఈఓ శ్యామలరావు దంపతులు కలిశారు. స్వామివారి ఆశీస్సు లందుకున్నారు.

జిల్లా వైసిపి టాస్క్‌ఫోర్స్ సభ్యులుగా...

తిరుపతి ఎంపీ గురుమూర్తి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్,నవంబర్15 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులుగా తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, తుడ మాజీ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియమితులైయ్యారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిన విషయం విదితమే. జిల్లాల వారీగా పార్టీ ముఖ్యనేతలు, లీగల్ సెల్ ప్రతినిధులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ పార్టీ ప్రత్యేక బృందాలు పని చేస్తాయని స్పష్టం చేసారు.

నేడు జిపిడిపి, బిపిడిపిపై ఒకరోజు శిక్షణ

తిరుపతిరూరల్,నవంబర్15 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికపైన ఈనెల 16న మండల పరిషత్ కార్యాలయ సమావేశం నందు ఒకరోజు శిక్షణ ఇస్తున్నట్లు ఎంపిడిఓ రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు మండల పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులందరూ పాల్గొనాలని కోరారు.

సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ

తిరుపతిరూరల్,నవంబర్15 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ పరిధిలోని సచివాలయాలను ఎంపిడిఓ రామచంద్ర ఆకస్మిక తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం దామినేడు, చైతన్యపురం, లక్ష్మీపురం సచివాలయాలను తనిఖీ చేసారు. సచివాలయ సిబ్బంది హాజరుపట్టిక, పంచాయతీ సిబ్బంది రిజిస్ట్రర్, పింఛన్ లబ్దిదారుల రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఆయా పంచాయతీలలో సిబ్బంది ఎన్ని గంటలకు వస్తున్నారు! పంచాయతీ సిబ్బంది జీత భత్యాలు, పంచాయతీ ఆధాయ, వ్యయాలపై ఆరా తీసారు. సిబ్బంది ఇంటింట సర్వేకి వెళ్ళినట్లు తెలిపారు.

పరశురామేశ్వరాలయంలో లక్ష దీపార్చన,బిల్వార్చన

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 15 ప్రభాతవార్త :

ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఆలయంలో వెలసిన స్వామికి భక్తి శ్రద్ధలతో లక్ష బిల్వార్చన, లక్ష కుంకు మార్చనలు నిర్వహించారు. ఇక్కడి ఆలయంలో ధార్మిక కార్యక్రమాలకు చైర్మెన్ బత్తలగిరినాయుడు, ఇఒ రామచంద్రారెడ్డిలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మధ్యాహ్నం వరకు ధార్మిక కార్యక్రమాల్లో వేద మంత్రాలతో దద్దరిల్లింది. మధ్యాహ్నం భక్తులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు.

ఏకాగ్రతతో కూడిన ఆధ్యాత్మిక చింతన అవసరం

హాఫీజ్ ఖుర్ ఆన్ రేహాన్

శ్రీకాళహస్తి,మే 15 ప్రభాతవార్త : మనిషి జీవితం మహోన్నతమైనదని అల్లాహ్ మనిషిని ఇతర జీవరాశుల కన్నా మిన్నగా పుట్టించాడని హాఫీజ్ ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు ఏ కుటుంబంలో చూసినా ఆశాంతి,అసంతృప్తి చోటు చేసుకుందన్నారు.దానికి కారణం మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకోకుండా తాత్కాలికమైన ఇహ లోకం సుఖాల కోసం తన జీవిత పరమార్థాన్ని విస్మరిస్తున్నారన్నారు. సమాజంలో సహజీవనం గురించి తెలుసు కోగల్గుతారన్నారు. కానీ మనం దేవుని కరుణకు సంబంధించి విస్మరిస్తున్నామని అదే దుఖాఃలకు మూలమౌతుందని వివరించారు. మనిషి సూర్యోదయానికి ముందే లేవటం వల్ల ఆరోగ్యంగా ఉంటాడన్నారు. నమాజు మనిషికి వ్యాయమం లాంటిదని దాని వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటాడని వివరించారు. అవసరమైనపుడే సెల్ ఫోన్లు ఉపయోగించాలని రేహాన్ పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరు ఐదుపూటలా నమాజు అచరిస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. దైవ కృప సాధించాలంటే ఆయన ఆదేశాలను ఆచరించాలన్నారు.

శివయ్య సన్నిధిలో ఆకాశ దీపం

శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార్త : శుక్రవారం సాయంత్రం ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో వేడుకుంటూ కార్తీక మాసంలో నిర్వహించే ఆకాశ దీపాన్ని ఆలయ ఇఒ సతీమణి టి.సుధారాణి ఆవిష్కరించారు. ఆలయంలోని కోట మండపం వద్ద కార్తీక మాసంలో ఆకాశ దీపాన్ని ఆవిష్కరించటం, ఈ కార్యక్రమాల్లో స్థానిక భక్తులు పాల్గొనటం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో ఆలయ పౌరోహితులు అర్థగిరి వేదమంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా ఆవిష్కరింపజేయారు.ఆలయ ఎఇఒ హేమామాలిని, ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం,దఫేదార్ దాము, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

సహస్రలింగేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త :

కార్తీక పౌర్ణమి సందర్భంగా కైలాసగిరి పర్వతపంక్తుల్లో మహిమాన్వితంగా వెలసి ఉన్న సహస్రలింగేశ్వ రాలయం (వెయ్యిలింగాలకోన) శుక్రవారం భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగింది. మహిళలు ఉపవాసదీక్షతో ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించుకున్నారు. కార్తీక మాసం శుక్రవారం మహిళా భక్తులు వెయ్యిలింగాలకోనలో వెలసిన సహస్రలింగేశ్వరస్వామితోపాటు కిందనే ఉన్న జలపాతంలో కూడా భక్తులు దీపాలు వెలిగిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు... అన్నదానం

శ్రీకాళహస్తి, నవంబర్ 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలోని భాస 2రపేటలో వెలసిన చాముండేశ్వరి ఆలయంలో గౌరిదేవి వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని లోకకళ్యాణార్థం సకల సౌభాగ్యం కోసం ఆకాంక్షించి గౌరీ వ్రతం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. ఆలయ అర్చకులు సోమనాథశాస్త్రి మాట్లాడుతూ కార్తీకపౌర్ణమిరోజున గౌరీదేవిని పూజిస్తే సకల సౌభాగ్యాలు సిరిసంపదలు ఆయురారోగ్యాలు సంపూర్ణంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు పులి రామచంద్రయ్యపర్యవేక్షణలో నిర్వహించారు.

విద్యా వ్యవస్థాలో పెనుమార్పులకు అవకాశం

తిరుపతి విద్య నవంబర్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో విద్యావ్యవస్థలో పెనుమార్పులకు అవకాశం ఉంటుందని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఎస్వీయూ సెనేట్ హాల్ వేదికగా ఏపీ బడ్జెట్పై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఏపీ బడ్జెట్లో విద్యారంగానికి మంచిగా కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం విశ్రాంత ప్రొఫెసర్ మునిరత్నం నాయుడు రాష్ట్ర బడ్జెట్పై సవివరంగా సదస్సుకు వివరిస్తూ సంపదను సృష్టించడం ద్వారా రాష్ట్రాన్ని ఆర్థికంగా పునరుజ్జీవింపజేయాలని సూచించారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ భూపతినాయుడు,ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధారాణి,ఆర్థిక శాఖ అధ్యాపకులు రాధిక,సునీత,అకడమిక్ కన్సల్టెంట్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన ఘని గ్రంథాలయాలు

వడమాలపేట, నవంబరు 15 ప్రభాతవార్త: గ్రంథాలయాలు విజ్ఞాన ఘనఇ అని ఎక్కువగా పుస్తకాలను చదవడం వల్ల మేధస్సును పెంచుకోవచ్చునని వడమాల పేట గ్రంథాలయ అధికారి దాక్షాయణి పేర్కొన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రంథాలయంలో విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, మంజుల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి ఉత్సవం

వడమాలపేట, నవంబరు 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని తిరుమణ్యం, రాజుల కండ్రిగ గ్రామాల్లో శ్రీనాగలక్ష్మిదేవి ఆలయ ప్రాంగణంలోవెలసిన స్వయంభు ఓంకార గౌరీ లింగేశ్వరస్వామి చెంత కార్తీక పౌర్ణమి ఉత్సవాలను నిర్వహించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారిని వేకువ జామున మేల్కొలిపి వివిధ సుగంధ ద్రవ్యాలతో రుద్రాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో స్వామివారికి కార్తీక దామోధర హోమం, రుద్ర హోమం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్రీహరిరాజు, ఉమాపతిరాజు, పుష్పమ్మ, మంజుల, చాముండి భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నంది వాహనంపై ఆదిదంపతులు

-వైభవంగా ముక్కోటి మహోత్సవాలు

చంద్రగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త: ముక్కోటి అగస్త్యేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న కార్తీక మాసం ముక్కోటి మహోత్సవాలలో శుక్ర వారం రాత్రి ఆదిదంపతులు శ్రీఅగస్త్యేశ్వర స్వామి వారు ఆనందవళ్ళి అమ్మ వారు తమకు అత్యంత ప్రీతిపాత్రమైన నంది వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. తొండవాడ గ్రామంలోని స్వర్ణముఖీ నదీతీరాన వెలసియున్న శ్రీ ఆనందవల్లీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఉత్స వాలను ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో మహిళలు పెద్దఎత్తున ధీపారాధనలు చేసి మ్రొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 7 గంటలకు శ్రీఅగస్త్యేశ్వర స్వామి వారు ఆనందవళ్ళి అమ్మవారునిండు పున్నమి వెన్నెల వెలుగులలో నంది వాహనంపై ఊరేగుతూ భక్తులకు అనుగ్రహించారు.

2025-2026 ప్రణాళికలపై శిక్షణ

చంద్రగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త: మండలంలోని 29 విభాగాలు వాటి అభివృద్ధి విధానాలను వివరిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయాలని డిఆర్‌పి కిషోర్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ, మండల అభివృద్ధి 2025-26 (జిపిడిపి/బిపిడిపి) ఏడాదికి ప్రణాళికలు రూపొందించడంపై ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి సుధారాణి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 29 డిపార్ట్‌మెంట్‌లు ఏడాది కాలం పంచాయతీలలో, మండలంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రణాళికల రూపకల్పనకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి వెంకటరత్నం, మండల కోఅప్షన్ సభ్యుడు ఔరంగజేబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఎ.శేఖర్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఓ లీడర్లు, డిజిటల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వంతో ప్రతి కుటుంబానికి భరోసా

రామచంద్రాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త: టిడిపి సభ్యత్వం ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన సభ్యత్వ నమోదు ప్రక్రియపై మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్ యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి సభ్యత్వం నమోదు, రెన్యూవల్స్ చేసుకోవచ్చన్నారు. ప్రతి గ్రామంలోని కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్, డివిజన్ ఇన్‌చార్జ్‌లు సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

పుత్తూరురూరల్, నవంబరు 15 ప్రభాతవార్త: పుత్తూరు గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను ఎంపీయూపీ స్కూలు హెచ్ఎం మల్లికారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, గ్రంథాలయ అధికారిణి మీనకుమారి, సిబ్బంది సుజాత పాల్గొన్నారు.

శ్రీ సదాశివేశ్వరునికి అన్నాభిషేకం, అలంకరణ

పుత్తూరురూరల్,నవంబరు 15 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని కార్పేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షిసమేత శ్రీ సదాశివేవ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారిని అన్నాభిషేకం అలంకరణతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం స్వామివారిని అన్నాభిషేకంతో అలంకరించి విశేష పూజలు చేశారు. పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గీతా మందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించండి : ఎంపీడీవో

విజయపురం,నవంబరు 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించిండని ఎంపీడీవో రమణప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్‌కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

విజయపురం, నవంబరు 15 ప్రభాతవార్త: మండల లో పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు శుక్రవారం వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. మండలంలోని కోసలనగరంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్ రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, ఇళ్ళత్తూరులో సీనియర్ టీడీపీ నాయకులు ముని భాస్కం రాజు, క్షూరికాపురంలో సర్పంచ్ శేఖర్ తదితరులు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుధాకర్‌రాజు, బాషా, ఏళుమలై, వరదరాజులు, కోదండరాజు, బాలాజీనాయుడు, శ్యాంసుందర్,శివయ్యనాయుడు, యుగంధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకులకు అధికారుల అభినందనలు

తిరుపతి విద్య నవంబర్ 15,ప్రభాతవార్త: రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డులను అందుకున్న ఎస్వీయూ ప్రొఫెసర్లను శుక్రవారం వర్సిటీ వీసీ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన,పరిశోధనలలో విశిష్ట సేవలకు గుర్తింపుగా హోం సైన్స్ విభాగపు అధ్యాపకులు కె సుచరిత,జువాలజీ విభాగ ప్రొఫెసర్ ఎం రాజశేఖర్లకు ఉత్తమ అధ్యాపకులుగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను ప్రధానం చేయడం సంతోషకరమన్నారు.భవిష్యత్తులో విద్యారంగానికి,వర్సిటీకి మరింత సేవ చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు

దీపాలతో ప్రజ్వలించిన కార్తీక పౌర్ణమి

తిరుచానూరు, నవంబర్ 15 ప్రభాతవార్త : తిరుచానూరు పరాశరేశ్వర స్వామి ఆలయంలో స్థానిక మహిళలు వెలిగించిన దీపాలకాంతులతో ఆలయ ప్రాంగణం ప్రజ్వలించాయి. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం స్థానిక పరాశరేశ్వర స్వామి ఆలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో దీపాలు వెలిగించి స్వామివారిని ప్రార్థించారు. పెద్ద సంఖ్యలో దీపాలు వెలిగించే భక్తులకు ఆలయ ప్రాంగణంలో పందిరిని ఏర్పాటు చేశారు. భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలసి దూపదీప నైవేద్యాలతో స్వామి వారిని ప్రార్థించారు.

శ్రీవారిసేవలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

17న జీలో ఆయ్

తిరుపతి, నవంబర్ 15ప్రభాతవార్త: సరికొత్త సినిమాలతో తెలుగుప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగులో 17వతేదీ ఆదివారం మధ్యాహ్నం 'ఆయ్"మేం ప్రెండ్స్ండీచిత్రం ప్రసారమవుతుంది. యువనటుడు నార్నెనితిన్ ప్రధానపాత్రలో నటించిన ఆయ్ చిత్రం ఆరోజు మధ్యాహ్నం 3గంటలకు టెలివిజన్ ప్రీమియర్‌గా అందిస్తుందని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు. ప్రేక్షకులు రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను చూసి ఆనందించాలన్నారు. ఈ చిత్రంలో కథ గోదావరి నదిలోని పసలపుడిలంక నేపథ్యంలో సాగుతుందన్నారు.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి

సత్యవేడు, నవంబరు 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వంలో విలీనమైన ఆర్టీసీ ఉద్యోగులకు పాత పింఛన్ ఇచ్చి ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల ఆకాంక్షను నిజం చేయాలని తిరుపతి జిల్లా నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సత్యవేడు డిపో సర్వసభ్య సమావేశానికి ఆయన విశిష్ట అతిథిగా విచ్చేశారు. అనంతరం నూతన డిపో అధ్యక్ష కార్యదర్శులుగా పి.పార్థసారథి, డ్రైవర్ వి.బాబు, కండక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులుగా జి.కుప్పయ్య, ఎస్.శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎం.చెంచులయ్య, జె.పెరుమాళ్, ఆర్.కుమార్, గుణశేఖర్, డిపో గ్యారేజీ, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీసులు తీరుపై సీపీఎం నేతలు మండిపాటు

సత్యవేడు, నవంబరు 15 ప్రభాతవార్త:

మహిళను మభ్యపెట్టి బైక్‌లో కిడ్నాప్ చేసి బలత్కారానికి ప్రయత్నించిన వ్యక్తిపై నామ మాత్రపు సెక్షన్లతో కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అంటూ సీపీఎం జిల్లా నేత గాలి జనార్ధన్ శ్రీసిటీ పోలీసులను ప్రశ్నించారు. గత సోమవారం మధ్యాహ్నం శ్రీసిటీ పరిధిలో ఆరూరు వద్ద నిల్చున్న మహిళను బైక్‌పై ఎక్కించుకుని డ్రాప్ చేస్తానంటూ కిడ్నాప్ చేసి మామిడి తోపులోకి తీసుకెళ్లి అత్యాచారయతనానికి పాల్పడితే అట్టి వ్యక్తిని శ్రీసిటీ పోలీసులు కంటి తడుపు సెక్షన్లతో కేసు నమోదు చేయడం ఆశ్చర్యాన్ని కలిగించే అంశంగా ఉందని జనార్ధన్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

రాస్‌లో కార్తీక పౌర్ణమి పూజలు

రేణిగుంట, నవంబరు 15 ప్రభాతవార్త:

రాష్ట్రీయ సేవా సమితి(రాస్)తిరుపతి ప్రధాన కార్యాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత వైభవంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. రాస్ అవిభక్త సంస్థలు పూజోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. ముఖ్యంగా రాష్ట్ర మహిళా పొదుపు సంఘాల అధికారులు, సిబ్బంది, మహిళలు అత్యంత భక్తిప్రపత్తులతో కార్తీక దీపాలు వెలిగించారు. దీప మహోత్సవం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం సూచనల మేరకు రాస్ పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు పర్యవేక్షణలో జరిగాయి. పూజలో పాల్గొన్న అందరికి ప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

రేణిగుంట, నవంబరు 15 ప్రభాతవార్త: రేణిగుంట గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తకప్రదర్శన గ్రంథాలయ అధికారి శ్రీముఖి ఆధ్వర్యంలో జరిగింది. రామాయణ, మహాభారతం, శ్రీమద్‌భగవద్గీత, చిన్నయ్య సూరి రచనలు, దేశ భక్తుల జీవిత చరిత్రపుస్తకాలు, అనేక మంది ప్రముఖ కవులు, రచయితలు రచించిన గ్రంథాలు, పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. ఒక మంచి పుస్తకం వెయ్యి మంది విజ్ఞానవంతుల కంటే గొప్పవని తెలిపారు.

ఆలయాల్లో ఘనంగా కార్తీకపౌర్ణమి పూజలు

నారాయణవనం, నవంబర్ 15 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణ వనంలో అవదూతగా వెలసిన తాతాసొరకాయులస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేకపూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చెన్నైకి చెందిన భక్తులు అభిషేకం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

నారాయణవనం, నవంబర్ 15 ప్రభాతవార్త :

జాతీయ 57 గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు నారాయణవనం శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. 20వ తేది వరకు జరిగే ఈ వారోత్సవాలు అందరి సహకారంతో విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారి జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా పవిత్రోత్సవాలు

నగరి, నవంబరు 15 ప్రభాతవార్త:

నగరి పట్టణంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్న శ్రీ కరియమాణిక్యస్వామి ఆలయంలో గత రెండు రోజులుగా అత్యంత వైభవంగా పవిత్రోత్సవాలు కార్యక్రమం జరిగింది. శుక్రవారం శ్రీవారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో స్థానిక ఆలయాల అసిస్ట

గూడూరు డివిజన్

భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం

సూళ్లూరుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి దేవస్థానంలో పౌర్ణమిని పురస్కరించుకొని మహా చండీయాగాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణంలోని యాగ మండపంలో ఉదయం గోమాతకు పూజలు చేసిన అనంతరం యాగాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతితో యాగం ముగిసింది. చెంగాళమ్మ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బండి సునీత, ముంగర అమరావతి, గోగుల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక దీపం వేడుకలు

సూళ్లూరుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలో కార్తీక దీప పర్వదినం వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి శివాలయాలకు వెళ్లి కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని నాగేశ్వరస్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు పెళ్లేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం జరిపించి పుష్పాలంకరణ చేశారు. మాజీ ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అభయ శంకర ఆలయంలో ఆకుతోట రమేష్ పర్యవేక్షణలో నలజాం రమణయ్య సహకారంతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ దేవాలయాల్లో భారీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మన్నారుపోలూరులోని సంతానేశ్వరస్వామి దేవస్థానంలోను స్వామివారికి పూజలు జరిగాయి.

శ్రీచెంగాళమ్మకు శారదాపీఠంచే పట్టువస్త్రాలు సమర్పణ

సూళ్లూరుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరికి శ్రీజగద్గురు శంకరాచార్య మహాసంస్థానం దక్షిణ్మయ శ్రీశృంగేరి శారదాపీఠం వారిచే శుక్రవారం పట్టువస్త్రాలను భక్తిపూర్వకంగా అమ్మణ్ణికి సమర్పించారు. జగద్గురు శ్రీవిదుశేకర భారతి సన్నిధానం వారు లోకకల్యాణార్థం శ్రీశృంగేరి శారదాపీఠం స్వామివారు తమ శిష్యుల ద్వారా శ్రీచెంగాళమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలను పంపి సమర్పించారు. ఈ వస్త్రాలను దేవస్థానం సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మికి అందజేశారు. అనంతరం శారదాపీఠం ప్రతినిధులకు ఆమె దేవస్థానం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి అమ్మణ్ణి సన్నిధిలో వస్త్రాల సమర్పణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధిపై శిక్షణా తరగతులు

కోట, నవంబర్ 15 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధిపై కోట ఎంఆర్‌సి భవనంలో శుక్రవారం మండల అధ్యక్షురాలు దాసరి అంజమ్మ అధ్యక్షతన శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ వెంకటరమణ, డిపిఆర్‌సి రవి, ఎంపిడిఓ వేణు పాల్గొన్నారు. ఎంపిడిఓ వేణు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు ఎలా సేకరించాలి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే పన్ను బకాయిలు కూడా వసూలు చేయాలని కోరారు.

ఇంటింటా ఆరోగ్య సర్వే

కోట, నవంబర్ 15 ప్రభాతవార్త : టిబి, ఇతర వ్యాధులకు సంబంధించి గతంలో ఆరోగ్య సర్వే చేశారు. ఇటీవల మెదడు సంబంధిత క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరగడం, వీటిపై అవగాహన లేక ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. వీటిని ముందుగానే గుర్తించడానికి ఎన్‌సిడి 3.0 నాన్ కమ్యూనిబుల్ డిసీజస్ సర్వేను ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యం వివరాలను ఎన్‌సిడి 3.0 యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నామని డాక్టర్ నాగరాజు తెలిపారు. సమగ్ర సమాచారంతో అవసరమైన వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

తడ ఆలయాల్లో ఘనంగా కార్తీక పౌర్ణమి

తడ, నవంబర్ 15 ప్రభాతవార్త : కార్తీక దీపోత్సవం సందర్భంగా తడ మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు దీపాలు వెలిగించారు. స్థానిక బోడిలింగాలపాడులోని భువనేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకాలు మొదలయ్యాయి. చినమాంబట్లులోని కాశీవిశ్వేశ్వ రాలయం, వాటంబేడు శివాలయం, పాటిమిట్ట, వేనాడు ఆలయాల్లోను కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచులే దిక్సూచి : ఎంపిడిఓ

చిట్టమూరు, నవంబర్ 15 ప్రభాతవార్త : పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ సూక్తులు అక్షరాలా నిజమని, అలాంటి పల్లెల అభివృద్ధికి సర్పంచులే దిక్యూచికలని చిట్టమూరు ఎంపిడిఓ మనోహర్ గౌడ్ అన్నారు. శుక్రవారం సర్పంచులకు శిక్షణా కార్యక్రమంలో భాగంగా చిట్టమూరులోని స్త్రీశక్తి భవనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొదటి రోజు పంచాయతీ నిధులు, బాధ్యతలు తదితర అంశాలపై వివరించిన ఎంపిడిఓ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బివి రమణయ్య, జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, ఎపిఎం గున్నయ్య, ఎపిఓ చెన్నయ్య, వ్యవసాయాధికారి సురేంద్రప్రసాద్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా పంచాయతీల డిజిటల్ అసిస్టెంట్లు, విఓఎలు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపాలిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

నాయుడుపేట టౌన్ నవంబరు 15 ప్రభాతవార్త : నాయుడుపేట పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రేస్‌పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మున్సిపాల్టి చేర్మేన్ కటకం దీపిక జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వైయస్ఆర్ కాంగ్రేస్‌పార్టీ అభిమానులు, నాయకులతో కలిసి భారీ కేక్‌ను కట్‌చేసి పలువురు నాయకులకు పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పలువురు నాయకులు మున్సిపాల్టి చేర్మేన్ కటకం దీపికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెటింగ్ చేర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, కిషోర్‌యాదవ్, ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, కలికి మాధవరెడ్డి, కౌన్సిలర్లు షబీర్, రత్నశ్రీ, మాధవరెడ్డి, కటకం జయరామయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయాల్లో ఘనంగా కార్తీక మాస పూజలు

వెంకటగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త : కైవల్యా నది తీరంలో వెలసి ఉన్న పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు దీపాలు వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు. భక్తులు దీపారాధన చేసి పూజలు చేశారు. స్వామివారికి వెండి కవచంతో అలంకరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

మెయిన్ సెంటర్లుగా జీవో ఇవ్వాలి : సిఐటియు

వెంకటగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని కోరుతూ వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శంషాద్ బేగంకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వెంకటగిరి ప్రాజెక్ట్ అధ్యక్షులు ఏ. మంజులలు మాట్లాడుతూ పేద గర్భిణీలు బాలింతలకు పసిపిల్లలకు సేవలు అందిస్తున్నటువంటి మినీ అంగన్వాడీ మినీ వర్కర్లకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అంగన్వాడి టీచర్, హెల్పర్ రెండు పనులు మినీ వర్క రే చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ రమణమ్మ, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా మేధస్సు పెరుగుతుంది: ఎంఈఓ

వెంకటగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త : పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు మేధోశక్తి పెరుగుతుందని ఎంఈఓ తోట వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వెంకటగిరి తూర్పు అనే గ్రంథాలయంలో విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీలు సెల్ఫోన్లను పక్కనపెట్టి పుస్తకాలను స్నేహితులుగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు పుస్తకాలను బాగా చదవాలని సూచించారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చేందుకు సమయాన్ని కేటాయించుకోవాలని తెలిపారు.

అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు వితరణ

వెంకటగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త : పట్టణంలోని కుమ్మరగుంట వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రానికి క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ వారు కుర్చీలు మ్యాటును అందజేశారు. సిడిపిఓ ఎస్కె షంషాద్ బేగంకు వీటిని ఇచ్చారు. సంస్థ ప్రతినిధులను సిడిపిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎం జగదీష్, ఏ ఎమ్ సిద్ధారెడ్డి, బియ్యం చంద్రబాబు లు పాల్గొన్నారు.

చపాతి మేకింగ్ పరిశ్రమను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

గూడూరు, నవంబర్ 15 ప్రభాతవార్త : గూడూరు మండలంలోని చవటపాళెం గ్రామంలో పీఎంఎఫ్ఎం ఈ స్కీమ్ కింద ఏర్పాటై ఉన్న చపాతి మేకింగ్ పరిశ్రమను జిల్లా ఆహార పరిశ్రమల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సతీష్ కుమార్, డీ.ఆర్.పి చంద్రబాబు పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ పెట్టుబడిలో 35శాతం రాయితీని పరిశ్రమలకు ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల ఔత్సాహిక వ్యక్తులు ఈ స్కీమ్ కింద లబ్ది పొందాలంటే తమను సంప్రదించాలని వివరించారు.

ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్

గూడూరు, నవంబర్ 15 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలోని ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న జువాలజీ అధ్యాపకులు డాక్టర్ కె.శివ ప్రసాద్ ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

చిల్లకూరు, నవంబర్ 15 ప్రభాతవార్త : చిల్లకూరు మండలం చేడిమాల గ్రామంలో వెలసిన శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆకాశ దీపం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ నలుమూలల నుండి మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని కార్తీకదీపం ఉత్సవాన్ని తిలకించారు. కార్యక్రమాలను దేవస్థాన నిర్వహకులు రాజనేని పిచ్చయ్య నాయుడు, లీలమ్మ, శ్రీనివాసులు నాయుడు, శిరీషమ్మ, రామయ్య నాయుడు, సుధారాణి దంపతులు నిర్వహించారు.

శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయంలో పౌర్ణమి పూజలు

చిల్లకూరు, నవంబర్ 15 ప్రభాతవార్త :చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంభుగా వెలసివున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం చండీ హోమం, విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ, ఉభయ కర్తలుగా బల్లవోలుకు చెందిన దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, మంజుల రెడ్డి, తూర్పు కనుపూరుకు చెందిన గూడాలి శివ వరప్రసాద్ శర్మ హేమలతలు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయ చైర్మన్ సిద్ధారెడ్డి ఈవో నవీన్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.

మృత్యుంజయేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

చౌడేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త : కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక మృత్యుంజయేశ్వరాలయం భక్తులతో నిండిపోయింది. సాయంత్రం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చి కార్తీక పౌర్ణమి దీపోత్సవాన్ని తిలకించారు. మరికొందరు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దీపారాధన చేసారు. అయితే భక్తులకు తగినన్ని ఏర్పాట్లు చేయడంలో అటు దేవాదాయధర్మాదాయశాఖ, ఇటు పంచాయతీ అధికారులు విఫలమయ్యారని భక్తులు బహిరంగంగానే విమర్శించారు. యేటా భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని తగినన్ని వసతులు సమకూర్చాల్సి వుంది. కనీసం భక్తులకు మంచినీటి వసతిసైతం లేదన్నారు. అంతే కాకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రధాన గాలిగోపురం వద్ద భక్తుల తొక్కిసలాట జరిగింది. పిల్లలు, వృద్ధులు అవస్థలు ఎదుర్కొన్నారు. ఆలయం వద్ద ప్రసాద వినియోగం జరిగింది. వాటి వ్యర్థాలతోపాటు భక్తులు ఎక్కడపడితే అక్కడ చెప్పులు వదిలేయడంతో ఆలయ ప్రాంగణం పారిశుద్ధ్య లోపంచి అధ్వాన్యంగా కనిపించింది. ఏది ఏమైనప్పటికీ భక్తులకు కనీస వసతులు సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు అనుకోవడం కనిపించింది.

మాధక ద్రవ్యాల అక్రమ రవాణాపై...
రైల్వే పోలీసులు ఉక్కుపాదం

-4 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

రేణిగుంట, నవంబరు 15 ప్రభాతవార్త: తిరుపతి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జీఆర్‌పీ పోలీసులు ఆపరేషన్ నార్కోస్‌లో భాగంగా శుక్రవారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించి సుమారు 3,78,100 రూపాయల విలువ గల 15.124 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా... ఆర్పీఎఫ్ రైల్వే పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నార్కోస్‌లో భాగంగా తిరుపతి రైల్వేస్టేషన్‌లో అణువణువు ఆర్పీఎఫ్ ట్రైన్డ్ డాగ్ వాయు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఆర్పీఎఫ్ ట్రైన్‌లో డాగ్ వాయుతో పాటు జీఆర్పీ సీఐ ఆశీర్వాదం, ఎస్ఐ ధర్మేంద్ర, ఆర్పీఎఫ్ ఎస్ఐ రాంబాబు, ఆర్పీఎఫ్ డాగ్ స్క్వాడ్ ఏఎస్ఐ మునిరాజా, డాగ్ హ్యాండ్లర్ యానాది రావు తమ సిబ్బందితో విస్తృతంగా రైల్వేస్టేషన్‌లో పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ప్లాట్‌ఫాం 4,5పై పరిశీలిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ట్రాలీ బ్యాగ్, కాలేజీ బ్యాగులను డాగ్ వాయు గుర్తించింది. పోలీసులు వాటిని తనిఖీ చేయగా అందులో నిషేధిత వస్తువైన గంజాయిని గుర్తించారు. బ్యాగులతో సహా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి అర్బన్ తహసీల్దార్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి సమక్షంలో బ్యాగులను పోలీసులు విప్పి చూడగా అందులో 3,78,100 రూపాయల విలువైన 15.124 కిలోల గ్రాముల గంజాయిని గుర్తించారు. ఆర్పీఎఫ్ పోలీసు డాగ్ వాయు ఆర్పీఎఫ్ జీఆర్పీ పోలీసులు చేసిన ఆపరేషన్‌ను రైల్వే పోలీసు అధికారులు అభినందించారు.

వైభవంగా లక్ష బిల్వార్చన, జ్వాలాతోరణం

కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా లక్ష బిల్వార్చన, జ్వాలా తోరణం కార్యక్రమంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం అర్చకులు స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి కావలసిన బిల్వాలు, పూజా సామాగ్రిని ఆలయ అధికారులు, అర్చకులు ఊరేగింపుగా ప్రధాన ఆలయం నుండి మణికంఠేశ్వ రాలయంకు తీసుకువచ్చారు. దీనితో అభిషేకం అనంతరం ఆలయ మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

భక్తుల్లో భగవంతుని చూస్తూ సేవలు

-టిటిడి అదనపు ఈఓ చౌదరి

తిరుమల, నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న లక్షలాదిమంది భక్తుల్లో భగవంతుడ్ని చూస్తూ సిబ్బంది సేవలందించడం అభినందనీయమని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ శుక్రవారం ఉదయం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనంలో ఆయుధపూజ నిర్వహించారు. అదనపు ఈఓ వెంకయ్య చౌదరిని ఉద్యోగులు సన్మానించారు.

టిటిడికి రూ.22లక్షలు ఎలక్ట్రిక్ స్కూటర్లు

తిరుమల, నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: టిటిడికి శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన ఫెరల్ మినరల్స్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి సి.వెంకటనాగరాజు 22లక్షలు రూపాయలు విలువైన 15 టివిఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను విరాళమిచ్చారు. వాహనాల తాళాలను, రికార్డులను దాత టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

గంగమ్మ ఆలయంలో ఛండీహోమం

తిరుపతి, నవంబర్ 15ప్రభాతవార్త: తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా ఛండీ హోమం నిర్వహించారు. ఇందుకు తొలుత ఆలయం ఆవరణలో గణపతిపూజతో హోమం చేపట్టి పూర్ణా హుతితో ముగించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సంతోషంగా గడ´పాలని ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ ఆకాంక్షించారు. ఆలయ ఈఓ జయకుమార్ ,అర్చకులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, నవంబర్ 15 ప్రభాతవార్త : ఎపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనా ఉండి ఎమ్మెల్యే రఘు రామకృష్ణమ రాజును సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభినందించారు. రఘురామకృష్ణమ రాజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయన్ని ఎమ్మెల్యే అభినం దించిన తర్వాత సభలో సమన్యాయంకు సహకరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాలని కోరారు.

తిరుమాడ వీధులలో విహరించిన శ్రీ పద్మావతి దేవి

తిరుచానూరు, నవంబర్ 15 ప్రభాతవార్త: తిరుమాడ వీధులలో శ్రీ పద్మావతిదేవి తిరిచ్చిపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. తిరుచానూరు లోని పద్మావతి అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం సేవలో భాగంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపం వద్ద వైభవంగా కళ్యాణోత్సవం చేపట్టారు. సాయత్రం అమ్మవారి ఉద్యానవనంలో వివిధ సుగంధద్రవ్యాలతో స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాత్రికులు, స్థానిక భక్తులు కర్పూర హారతులతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

నమఃశ్శివాయ నామంతో...మారుమోగిన కపిలతీర్థం

తిరుపతి(రవాణా), నవంబర్ 15 ప్రభాతవార్త: కపిలతీర్థంలోని కపిలేశ్వరస్వామికి కార్తీకపౌర్ణమిన అన్నాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఏకాంతంగా ఈ అన్నాభిషేకం జరిగింది. అనంతరం ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన, శుద్ధి అనంతరం భక్తులను అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయం దీపాల వెలుగుతో దేదీప్యమానం

శ్రీకాళహస్తి, నవంబర్ 15 ప్రభాతవార్త : కార్తీక మాసం అంటే వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిళా భక్తులకు సందడే సందడి. కార్తీక మాసం మహిళలు దీపాలు వెలిగించుటకు ఎంతో వ్యవప్రయాసలు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన ఆలయాధికారులు ప్రత్యేకంగా రంగుల గోపురం పక్కనే ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసారు. దాంతో వచ్చిన మహిళలు ఎంతో చక్కగా ఇక్కడ దీపాలు వెలిగించి తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. శుక్రవారం రాత్రి దీపా మండపాన్ని చూడటానికి వేయి కళ్ళు అయినా సరిపోవని చెప్పవచ్చు. ఇక్కడే కైలాసంలో స్వామి అమ్మవార్లు కూర్చొనట్లు బొమ్మలను ఏర్పాటు చేసారు. ఇక్కడ మహిళలు దీపాలను వెలిగించారు. కాగా ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాధికారి ఇఓ టి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని మహిళలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు తండపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఆలయంలో రద్దీ చోటు చేసుకుంది. కాగా పలువురు స్వర్ణముఖి నది నందు దీపాలను వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు.

ముగిసిన కల్యాణవేంకటేశ్వరుని కార్తీక తెప్పోత్సవాలు

నారాయణవనం, నవంబర్ 15 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణ వనంలో ప్రసిద్ధి చెందిన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవరోజు చివరిరోజు శుక్రవారం ఘనంగా ముగిసింది. ఉత్సవాల్లో చివరిరోజు శుక్రవారం ఉదయం అమ్మవారిని, స్వామివారిని సప్రభాతసేవలతో మేల్కొలిపి, వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకం చేసిన తర్వాత పుష్పాలతో సుమనోహరంగా అలంకరించారు. స్వామివారిని అమ్మవార్లను తిరుచ్చివాహనంపై గ్రామవీధుల్లో ఊరేగించిన తర్వాత తామరగు ంట పుష్కరణీలో తెప్పపై ఏడు చుట్టులు చుట్టారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంటెండ్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరా